## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 361 | సోమవారం, మార్చి 25, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2




## ప్రభాకర్‌రావే కీలక సూత్రధారి

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావును ఏ1గా నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఏ1 ప్రభాకర్‌రావు, ఏ2 ప్రణీత్‌రావు, ఏ3 రాధాకిషన్, ఏ4 భుజంగరావు ఏ5 తిరుపతన్న, ఏ6 ప్రైవేట్ వ్యక్తి పేరును చేర్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావే కీలక సూత్రధారి అని పోలీసులు గుర్తించారు. ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే ట్యాపింగ్ డివైజ్‌లు ధ్వంసం చేశారు. ప్రభాకర్‌రావు చెప్పిన మేరకే హార్డ్ డిస్క్‌లను ప్రణీత్‌రావు ధ్వంసం చేశాడని చెప్పారు. ప్రణీత్‌రావు ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెడిపోయిన ట్యాపింగ్ డివైజ్‌ను పోలీసులు రిట్రీవ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు పోలీసులు. హార్డ్ డిస్కుల నుంచి సమాచారాన్ని పోలీసులు రిట్రీవ్ చేస్తున్నారు.

## కవితకు బిగ్ షాక్.. ఈడీ మరో సంచలన నిర్ణయం!



నిజామాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత.. ఈడీ కస్టడీలో ఉ?న్న విషయం తెలిసిందే. కాగా, ఈ కేసులో ఈడీ స్పీడ్ పెంచింది. ఈ క్రమంలోనే ఈడీ అధికారులు నిజామాబాద్‌పై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. కవిత ఆస్తులపై ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవితను ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలో కవిత భర్త, బంధువులపై కూడా నిఘా పెట్టారు. వారికి సంబంధించిన ఆస్తుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈడీ అధికారులు నిజామాబాద్‌కు వెళ్లనున్నట్టు సమాచారం. ఇక, కవిత ఆస్తుల వ్యవహారాలపై సెంట్రల్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే, ఆమె భర్త అనిల్ వ్యాపార లావాదేవీలు, కవితకు సన్నిహితంగా ఉండే వారి వివరాలను సేకరిస్తున్నారు. ఇదే సమయంలో కవిత ఆస్తులకు బినామీలు ఎవరైనా ఉన్నారా? అనే కోణంలోనూ విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు పనిచేసి బదిలీ అయిన కీలక అధికారితో పాటు ఓ రెవెన్యూ ఉ?ద్యోగిపైనా ఈడీ అధికారులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇలాంటి అన్ని వివరాల సేకరణ తర్వాత ఈడీ అధికారులు నిజామాబాద్‌కు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కొత్త పేరు తెరపైకి వచ్చింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మేనల్లుడు మేక శరణ్ పేరును ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అఫిడవిట్‌లో ప్రస్తావించింది. కవిత ఇంట్లో జరిపిన సోదాల్లో మేక శరణ్ ఫోన్ లభించిందని, రెండు సార్లు పిలిచినా శరణ్ విచారణకు రాలేదని కోర్టుకు ఈడీ తెలియజేసింది. సౌత్ లాబీ డబ్బు లావాదేవీల్లో శరణ్ దే కీలక పాత్ర ఉన్నదని మేక శరణ్ కవితకు అత్యంత సన్నిహితుడని, కవిత అరెస్ట్ సమయంలో శరణ్ ఇంట్లోనే ఉన్నారని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది.






## నైట్ ఎకానమీపై రేవంత్ సర్కార్ దృష్టి

- రాత్రి బజార్‌లకు అనుమతిచ్చే యోచన
- అర్ధరాత్రి కూడా ఫుడ్, షాపింగ్ చేసుకునే వీలు
- శిల్పారామం, చార్మినార్, గోల్కొండ ప్రాంతాలలో నైట్ బజార్లు
- రవాణా, పర్యాటక, వినోద రంగాల అభివృద్ధి
- వైన్స్, బార్లు, పబ్‌లకు నో పర్మిషన్

హైదరాబాద్: త్వరలోనే 24 గంటల పాటూ వాణిజ్య, వ్యాపార సముదాయాలు తెరిచి ఉంచే సదుపాయం అందుబాటులోకి రానుంది. నైట్ ఎకానమీపై కసరత్తు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రోజంతా వ్యాపార సంస్థలకు అనుమతిస్తే పన్నుల రూపంలో ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరడంతో పాటు ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయి. పర్యాటక, రవాణా రంగాలతో పాటు లాజిస్టిక్ విభాగం వృద్ధి చెందుతుంది. ఫుడ్ అండ్ బేవరేజెస్, వినోద రంగాలు వృద్ధి చెందుతాయి. ఇప్పటికే మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో వ్యాపార సంస్థలకు 24/7 విధానం అమలులో ఉంది. వాస్తవానికి నైట్ ఎకానమీ అనేది గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వ ఆలోచనే. ఈమేరకు తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం-1988లోని కొన్ని సవరణలు చేస్తూ కార్మిక శాఖ గతేడాది ఏప్రిల్‌లో జీఓ సైతం జారీ చేసింది. రూ.10 వేలు వార్షిక రుసుముగా నిర్ణయించింది. ఇప్పటికే బ్లింక్ కామర్స్, టాటా స్టార్ బక్స్, రెడ్ రోజ్ వంటి పలు సంస్థలు ఔట్‌లెట్లు, కాఫీ షాపులు, సూపర్ మార్కెట్ల ఏర్పాటుకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. స్వయం సహాయక బృందాల మహిళలు ఉత్పత్తులను పర్యాటక ప్రాంతాలలో నైట్ బజార్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.



## రంగంలోకి కేసీఆర్.. ఉగాది తర్వాత రోడ్‌షోలతో జనంలోకి

- లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తున్న కేసీఆర్
- రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లకు ప్రణాళిక
- హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీకాంత్!

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల్లోనైనా సత్తా చాటాలని భావిస్తున్నారు. హైదరాబాద్ మినహా అభ్యర్థుల ఎంపికను పూర్తిచేసిన బీఆర్ఎస్ అధినేత ఉగాది తర్వాత ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు బహిరంగ సభలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ ఈసారి మాత్రం రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనాలని నిర్ణయించినట్టు తెలిసింది. మొత్తం 17 నియోజకవర్గాలను చుట్టేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇందుకోసం తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లడం ద్వారా ప్రజలకు దగ్గర కావడంతోపాటు క్యాడర్‌లోనూ ఆత్మస్థైర్యం నింపేందుకే కేసీఆర్ రోడ్‌షో నిర్ణయం తీసుకున్నట్టు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. 17 లోక్‌సభ స్థానాలకు గాను 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ హైదరాబాద్ స్థానాన్ని పెండింగులో పెట్టారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ హైదరాబాద్ అభ్యర్థిగా దాదాపు ఖరారైనప్పటికీ అధికారికంగా ప్రకటించాల్సి ఉందని సమాచారం.



## రేవంత్.. రైతులకు లీగల్ నోటీసులా?: కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాటలను మర్చిపోయారని మండిపడ్డారు. రైతుల పంట రుణాలపై కాంగ్రెస్ సర్కారు మౌనం వహిస్తూ.. రైతన్నలకు లీగల్ నోటీసులను పంపుతోందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను పచ్చి దగా, నయవంచనతో మోసం చేస్తోందన్నారు. 'ఇవి ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు.. బ్యాంకుల్లో రుణాలున్న రైతులెవ్వరూ రూపాయి కట్టొద్దు. డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తాం. ఇప్పటివరకు లోన్ తీసుకోనోళ్లు పోయి తెచ్చుకోండి. తీసుకున్నోళ్లకు మా ప్రభుత్వం రుణమాఫీ చేశాక బ్యాంకోళ్లు మళ్లీ లోన్లు ఇస్తరు. నేడు.. పంట రుణాలపై కాంగ్రెస్ సర్కారు మౌనం.. రైతన్నలకు లీగల్ నోటీసులు. ఇంత మోసం, పచ్చి దగా, నయవంచన' అని ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగట్టారు.

## కులతత్వ, మతతత్వ పార్టీలు ఒక్కటయ్యాయి: విజయసాయిరెడ్డి



నెల్లూరు: వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి సమక్షంలో 100 మంది జనసేన నేతలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఉండే ఏడు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుంటామని, జనసేనకి భవిష్యత్తు లేదన్నారు. కులతత్వ, మతతత్వ పార్టీలో ఏపీలో ఒక్కటయ్యాయని ఆయన మండిపడ్డారు. నా ప్రత్యక్ష రాజకీయాలు సొంత జిల్లా నుంచి ప్రారంభిస్తున్నా.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు రీజినల్ కో-ఆర్డినేటర్‌గా పనిచేశాను.. పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించాను. జిల్లాలో టీడీపీకి ఎంపీ అభ్యర్థి దొరకలేదు.. అందుకే వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడ్ని లాక్కుని టికెట్ ఇచ్చారు. మా పార్టీలో రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు పొందిన నేతలు ఇప్పుడు మాపైనే విమర్శలు చేస్తున్నారు" అని దుయ్యబట్టారు. "టీడీపీ నేతలు వీధి రౌడీలు, చిల్లర మనుషుల్లాగా ప్రవర్తిస్తున్నారు. మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకున్నది. చంద్రబాబు బంధువులకు చెందిన కంపెనీ. డ్రగ్స్ కేసులో టీడీపీ నేతలు దొరికితే.. వైఎస్సార్‌సీపీపైకి నెడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఆరు సీట్లకు మించి రావు. సీబీఐ విచారణలో టీడీపీ నేతల బండారం బయటపడటం ఖాయం. చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన చాలా మంది నేతలు బీజేపీకి ఎలక్టోరల్ బాండ్స్ ఇచ్చారు. బ్రెజిల్ అధ్యక్షునికి అభినందనలతో ట్వీట్ పెడితే.. దాన్ని కూడా తప్పుగా చిత్రీకరిస్తున్నారు" అంటూ విజయసాయిరెడ్డి మండిపడ్డారు.

## మరో 11 మంది అభ్యర్థులను ఖరారు చేసిన పవన్ కల్యాణ్: జనసేన జాబితా విడుదల

- ఏపీలో 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్న జనసేన
- ఇప్పటివరకు 18 మంది అసెంబ్లీ అభ్యర్థుల ఖరారు
- పెండింగ్ లో అవనిగడ్డ, విశాఖ సౌత్, పాలకొల్లు నియోజకవర్గాలు



ఏపీలో పొత్తు కారణంగా జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటివరకు 7 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, ఇవాళ మరో 11 మంది అభ్యర్థులను ఖరారు చేశారు. తద్వారా జనసేన పార్టీ ఇప్పటివరకు 18 మంది అభ్యర్థులను ఖరారు చేసినట్టయింది. ఇంకా, విశాఖపట్నం సౌత్, పాలకొండ, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. తొలుత 5 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన జనసేనాని, నిన్న మరో ఇద్దరిని ఖరారు చేసిన సంగతి తెలిసిందే. అటు, కాకినాడ లోక్ సభ స్థానానికి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేరును ప్రకటించారు.

# కబ్జా కోరల్లో జమ్మికుంట డిగ్రీ, జూనియర్ కళాశాలలు



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 మార్చి

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల స్థలాలు కబ్జాలకు గురవుతున్నప్పటికినీ రెవెన్యూ శాఖ, పోలీస్ ఉన్నతాధికారులు అధికారులు మాత్రం నిర్లక్ష్యం కనబరుస్తున్నారు.జమ్మికుంట పట్టణంలో గల చోటా, బడా నాయకులు తమకున్న పలుకుబడితో డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల స్థలాలను కబ్జా చేసుకుని అక్రమ భవనాలు (భవంతులు) నిర్మించుకుంటున్నారని ఈ విషయం హుజురాబాద్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.ఇటీవలనే జమ్మికుంట జూనియర్ కళాశాలలో దొంగతనం జరిగిన విషయం విధితమే.దొంగతనం విషయం ఫిర్యాదు స్థానిక జమ్మికుంట (టౌన్) పోలీస్ లో పెండింగ్ లో ఉంది.సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా స్థానిక జమ్మికుంట(టౌన్) పోలీసులు కళాశాల ఫర్నిచర్, బీరువాలు, డిజిటల్ బోర్డులను దొంగతనం విషయం పోలీస్ శాఖ ఛేదించాలని పుర ప్రముఖులు, మేధావి వర్గాలు మహిళా సంఘాలు, విద్యార్థి విభాగం నాయకులు కోరుతున్నారు.ఎందరో మేధావులను,ఉన్నత స్థాయి ఉద్యోగులను, రాజకీయ కురు వృద్ధులను తయారుచేసిన జమ్మికుంట డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల స్థలాలు ప్రస్తుతం కబ్జా కోరల్లో చిక్కుకుని ఉంది.నూతన ఆర్డీవో హుజురాబాద్ రమేష్ బాబు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హుజురాబాద్ శ్రీనివాస్ జి, జమ్మికుంట ఇన్ చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్, జమ్మికుంట (టౌన్) సిఐ వరగంటి రవి తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని తగు విధంగా చర్యలు గైకొనాలని మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, యువజన సంఘం నాయకులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు కోరుతున్నారు.అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలోని సర్వే నంబర్ 887 లో ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ నర్సిని శ్రీనివాస్ అక్రమ భవనం నిర్మాణం చేపట్టడంపై, భూకబ్జా విషయమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి పలువురు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేయడం జరిగింది.విచారణ నిమిత్తం తగువిధంగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ విభాగం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఏ మేరకు విచారణ జరిపి కబ్జా రాయుళ్లు పై ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే అని ఈ విషయం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో, హుజురాబాద్ నియోజకవర్గం లో చర్చనీయాంశంగా (హాట్ టాపిక్) మారింది.



## జూనియర్ లెక్చరర్ కు సన్మానం

### బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో జూనియర్ లెక్చరర్ గా ఎన్నికైన స్వర్ణలతకు ఆత్మీయ సన్మానం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:24 దేవరకొండ పట్నంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిండి మండలం, టీ గౌరారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి పెద్దయ్య ,రోజమ్మ కూతురు నల్ల స్వర్ణలత సోషల్ వెల్ఫేర్ గురుకుల ఏర్పాటు చేసినటువంటి తెలుగు ఉపన్యాస కు రాలిగా ఎన్నికైనందుకుగాను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ ఉద్యోగంతో మీకు బాధ్యత పెరిగిందని ఈ ఉద్యోగం వల్ల సమాజానికి విద్యార్థులకు సంఘానికి తోడ్పడుతూ సమాజ సేవలో అన్ని వర్గాల మన్ననలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి పంగునూరు లింగయ్య,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, చందంపేట మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, డిండి మాజీ జడ్పిటిసి నల్ల పెద్దయ్య, స్వర్ణకారుల రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు నాగయ్య ముదిరాజ్, ఆర్యవైశ్య సంఘం వాణిజ్య సెల్ జిల్లా నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు,వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు వరికుప్పల శ్రీను (ఎక్స్ ఆర్మీ), మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరకొండ ఎస్.కె బురానుద్దీన్, నల్ల వెంకటయ్య,నల్ల మనోహర్, వనం బుచ్చయ్య , గిరి తదితరులు పాల్గొన్నారు.



## పురవీధుల్లో మట్టల ఆదివారం

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 24కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామపంచాయతీ లోని ఆర్సీఎం చర్చి నందు గ్రామ పురవీధుల్లో మట్టల ఆదివారం ఎంతో ఘనంగా ఫాదర్ రెవరెండ్ సురేష్ గారు ఆధ్వర్యంలో బుడిదంపాడు విచారణ గురువులు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సందేశం ప్రతి సంవత్సరం ఈస్టర్ కు ముందు వచ్చే ఆదివారం నీ మట్టల ఆదివారము అని అంటాము ఏసుక్రీస్తు సజీవముగా ఉన్నప్పుడు తన మరణానికి ముందు చివరిసారిగా ఎరుషలేము సందర్శించడం జరిగింది ఆయన ఎరుషలేము వచ్చినప్పుడు ఎప్పుడూ జరగని ముఖ్యమైన సంఘటన జరగటం అక్కడి ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఇట్టి ఆదివారాన్ని ద ఫ్యాషన్ వీక్ లేదా ద హోలీ వీక్ పిలవబడుతుంది. ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామ వీధుల్లో ప్రార్థనలతో గీతములతో ఆరాధన గీతములతో మట్టల ఆదివారము కార్యక్రమం జరపడం జరిగింది .ఇంటి కార్యక్రమంలో గ్రామ సంఘస్తులు మరియు గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు దాసరి వెంకట నరసయ్య ,తురక దాసు, ఇనపనూరు రాజశేఖర్, దొంగల నాగేశ్వరరావు, మావిడాల లచ్చుమ్మ, ఇనపనూరు సుందర్ రావు, వర్ల నవీన్ కుమార్, సంధ్యా, కవిత, శ్రావణి ,జ్ఞాన సుందరి, తదితర సంఘస్తులు పాల్గొన్నారు.




## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ లోని ప్రజలకు తెలియచేయునది ఏమనగా పోనకల్ గ్రామపంచాయతీ లోని వివిధ ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా కనిపిస్తుంది.కావున ఎక్కడైతే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తారో వారికీ 1000 రూపాయల జరిమానా విధించబడును ఆ యొక్క ప్రాంతంలో సైన్ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి తెలియజేశారు.



## పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన జేడ్పీ చైర్మెన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి టౌన్ లో చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ తాడూరి చంద్రయ్య పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి,తాడూరి చంద్రయ్య,బిఆర్ఎస్ నాయకులు డొప్ప వెంకటేష్,బచ్చు వెంకటేష్,సుభాష్ పాల్గొన్నారు

## కారు ఢీ కొని వృద్ధురాలు మృతి



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి: 24దేవరకొండ లోని టి టీ డి కళ్యాణ మంటపం ముందు కారు అదుపుతప్పి జనాల మీదకు దూసుకెళ్లింది. ముందువున్న ద్విచక్ర వాహనం ను తప్పించ బోయి అదుపు తప్పి పండ్ల తోపుడు బండికి తగిలి ,రోడ్డు దాటుతున్న నెమలి పూర్ తండా కు చెందిన రామవత్ నీరి (70)వృద్ధురాలికి తగలడం తో అక్కడిక్కడే మరణించింది .కారు అతివేగం తో నడపడం వల్ల అదుపు తప్పి రోడ్డు మధ్యలోని డివైడర్ ను గుద్దుకో నీ రోడ్డుకు ఇవతల పడింది . కారు హైద్రాబాద్ కు చెందినది గా తెలు స్తోంది .కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి.పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. మృత దేహాన్ని పోలీసులు స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది



## ప్రభుత్వ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి:24ఆస్తిపన్ను బకాయిలకు గాను ప్రభుత్వం 90% రాయితీ కల్పించిందని దేవరకొండ పురపాలక సిబ్బంది తెలిపారు. ఇడ్లీ బండి వ్యాపారి శేఖర్ ఇంటి వద్ద ఆస్తిపన్ను వసూలు చేసిన సందర్భంగా మాట్లాడారు. పూర్తి స్థాయిలో ఇంటి పన్ను వసూలు చేయడానికి కృషి చేస్తామని, గడువు లోపు ఆస్తి పన్ను వసూలు పూర్తి చేయాలని నిబంధనలు ఉండడంతో ఆదివారం విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## జెడ్పి హైస్కూల్ కి కుర్చీలను బహుకరించిన పూర్వ విద్యార్థులు

దామరచర్ల మండలం.మార్చి 24.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండలం పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో 1998-1999 పదవ తరగతి పూర్వ విద్యార్థులు హైస్కూల్ కి కుర్చీలను అందజేశారు,అనంతరం హైస్కూల్ హెడ్ మాస్టర్ బాలనాయక్ మాట్లాడుతూ వారు చదువుకున్న పాఠశాలపై ప్రేమతో పూర్వ విద్యార్థులు కుర్చీలను అందజేసి గొప్ప మనసును చాటుకున్నందుకు అభినందించారు,అలాగే మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో బొమ్మ కంటి హరికృష్ణ,మధు,కుర్ర కోటయ్య,పరంగి మధు,జినకల లక్ష్మయ్య,పాఠశాల సిబ్బంది సైదులు,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## టెట్ ఫీజు తగ్గించాలి బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రములో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ ఆదివారం రోజున ఒక ప్రకటనలో త్వరలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) 2024 సంవత్సరం ఫీజులు తగ్గించడంతోపాటు 33 జిల్లాల కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని జక్కినగేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ కు దరఖాస్తు ఫీజు పెంపుతో పేద మధ్య తరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని అన్నారు.గత ప్రభుత్వం టెట్ రాసే విద్యార్థులకు ఒక పేపర్ 200 రూపాయలు రెండు పేపర్లకు 300 రూపాయలు వసూలు చేసిందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పేపర్ 1-కు 1000/- రూపాయలు సెకండ్ పేపర్ కు 2000 రూపాయలు పెంచడం సరికాదని పేర్కొన్నారు.కేవలం 11 జిల్లా కేంద్రంలోని టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించిన ప్రభుత్వం దీనివలన మిగతా జిల్లాల అభ్యర్థులకు దూర భారంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.7 లక్షల మంది నిరుద్యోగుల సమస్యను పరిగణంలోకి పెంచిన టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని లేకపోతే భవిష్యత్తులో బీఈడీ డిఈడి అభ్యర్థుల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మనస్థాపంతో ఒక వ్యక్తి ఆత్మహత్య



జన సముద్రం న్యూస్ గాంధారి గాంధారి మండల కేంద్రం ఇంద్ర నగర్ కు చెందిన కాలి ప్రశాంత్ %ం/శి% మారుతి, వయసు 35 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు బానిస అయ్యి, వివిధ రకాల క్రిమినల్ కేసుల్లో ముద్దాయి గా ఉండి మరియు సంసార విషయాలు పట్టించుకోకుండా కుటుంబానికి దూరంగా ఉంటూ వ్యక్తిగతంగా తీవ్ర మనస్థాపానికి లోనై గాంధారిలోనే ఎల్లమ్మ గుడి వద్ద గల చింత చెట్టుకు ఆదివారం వేకువ జామున ఒకటి గంటలకు వేసుకొని చనిపోయినాడు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు వైష్ణవి 14 మరొకరు 8 సంవత్సరాలుగా గుర్తించారు మృతుడి భార్య హరిజన్ సవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని. గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## భద్రాచల ఏజెన్సీ ప్రజలకు, ఉద్యోగులకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన ఐటీడీఏ పీవో

### వేసవికాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

### హెూలీ యొక్క అసలైన విశిష్టతను వివరించిన పి వో ప్రతీక్ జైన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మార్చి 24 (జనసముద్రం న్యూస్)ఏజెన్సీ ఏరియా పరిధిలో వివిధ కార్యాలయాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, ఆశ్రమ, గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం చతుర్దశి నాడు కాముని దహనం జరిపి, మరుసటి రోజు పాల్గున పౌర్ణమి రోజు హెూలీ పండుగను జరుపుకుంటారని, వసంత కాలంలో వాతావరణం చలి నుండి వేడికి మారటం వలన వైరల్ జ్వరం, జలుబు, లాంటి వ్యాధులు ప్రభలుతాయి కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారుచేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వలన ఈ వ్యాధుల వ్యాప్తి నుండి బయట పడవచ్చనే నమ్మకముతో ఈ పండగ జరుపుకుంటారని, ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే కానీ స్వయంకృత అపరాధం వలన ఇబ్బందులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, హెూలీ ఆడిన తర్వాత కాలువలను, చెరువులను, నదులు, వాగులు, వంకలకు ఎవరు వెళ్ళవద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్ళకుండా నియంత్రణ చేయాలని తెలుపుతూ, అందరూ సంతోషంగా హెూలీ పండుగ జరుపుకోవాలని కోరుతూ మరి ఒకసారి అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.



## దుప్పల్లి స్టేజ్ వద్ద పెళ్లికి వెళ్తున్న కారు బోల్తా

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మోత్కూరు ప్రధాన రహదారిపై వరిగొండ మండలం దుప్పల్లి స్టేజ్ వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికుల వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన వారు కారులో మోత్కూర్ కు పెళ్లికి వెళ్తుండగా దుప్పల్లి వద్ద బైక్ ను తప్పించబోయి కారు పల్టీ కొట్టింది.ప్రమాదంలో ముగ్గురికి గాయాలు కాగా 108లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కారులో మొత్తం ఐదుగురు ప్రయాణిస్తుండగా మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి.

## తాడూరి చంద్రయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి లోని చైతన్య విద్యా సంస్థల చైర్మెన్ తాడూరి చంద్రయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్,భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా మరియు పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగంపేట్ మండల ఎంపీపీ



జన సముద్రం న్యూస్ లింగంపేట్ 24 లింగంపేట్ మండలం ఎంపీపీ గరీబున్నీసా నయిమ్, లింగంపేట్ సొసైటీ డైరెక్టర్ అట్టెం శ్రీనివాస్, నీరుడి రామలింగం, పోచమ్మ కాడి సత్యం, అయ్యపల్లి గ్రామ %జుశ% . సర్పంచ్ శంకరప్ప, అయ్యపల్లి గ్రామ %దీ=ూ% అధ్యక్షుడు చల్ల చిన్న మల్లయ్య, శెట్టిపల్లి గ్రామ %దీ=ూ% అధ్యక్షుడు మన్నె బాలయ్య, అయ్యపల్లి శెట్టిపల్లి గ్రామాలకు చెందిన 30 మంది బిఆర్ఎస్ కార్యకర్తలుబిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సంధ్బంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. గత ఎమ్మెల్యే 5 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మదన్ మోహన్ 3 నెలలో చేసి చూపించారు అని అన్నారు. ఎల్లారెడ్డి అభివృద్ధి కొసం 120 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడం మదన్ మోహన్ రావు కృషికి నిదర్శనం అని తెలిపారు. గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నమ్మకం కూలిపోయింది అని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అధిక మెజారిటీ వచ్చేల కృషి చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ యూత్ అధ్యక్షులు సుప్పల రాజు.నగేష్. సాయికుమార్. తాడూరి వెంకట్ గౌడ్ పుల్ల్ సింగ్ . గోపాల్. సిద్ధి రాములు. కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# టెట్ పరీక్ష కంటే ఫీజుల భయమే ఎక్కువ





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 మార్చి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు (బి.ఎడ్.,డి.ఎడ్) అభ్యర్థులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పరీక్ష "టెట్" నోటిఫికేషన్ ఎట్టకేలకు ప్రభుత్వం విడుదల చేసింది.మార్చి 27 నుండి దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి.కానీ ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్ష కంటే ఫీజు భయమే ఎక్కువగా ఉందని నిరుద్యోగులు, డి. ఎడ్, బి.ఎడ్.అభ్యర్థులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఇదివరకు టెట్ పరీక్ష ఫీజు కేవలం రూ: 300 మాత్రమే ఉండేది.కానీ ఇప్పుడు ఫీజు టెట్ పేపర్-1 కు రూ: 1000, టెట్ పేపర్- 2 కు రూ: 1000 ఈ రెండు పరీక్షలు రాసే అభ్యర్థులు రూ: మొత్తం 2000 రూపాయలు చెల్లిస్తేనే పరీక్షకు అనుమతి లభిస్తుంది.టెట్ పరీక్ష ఎంత టఫ్ గా, కఠినంగా ఉన్నప్పటికినీ అధిగమిస్తామని, కానీ ఫీజుల భారం మోయలేమని నిరుద్యోగులు తమ తమ అభిప్రాయాలను, తమ ఆవేదనలను ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.నిరుద్యోగుల నుండి ఫీజుల రూపంలో (జుట్టు పన్ను మాదిరి) గా ఎక్కువ మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చబడుతుంది.టెట్ ఫీజు భారం తగ్గించాలని ప్రజాసంఘాల నాయకులు, నిరుద్యోగులు ప్రభుత్వానికి లేఖలు కూడా రాశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి టెట్ పరీక్ష ఫీజు తగ్గింపు నిర్ణయం వెలుబరచాలని నిరుద్యోగులు కోరుతున్నారు.మరోవైపు ఇన్ సర్వీస్ టీచర్లు కూడా "పదోన్నతులు" పొందాలంటే "టెట్ పరీక్ష" రాయాల్సిందేనని హైకోర్టు తీర్పు ఇచ్చింది. టెట్ పరీక్ష రాసేందుకు, పదోన్నతి పొందేందుకు ఇన్ సర్వీస్ టీచర్లు కుస్తీ పడుతున్నారు.పదోన్నతి విషయంపైకొన్ని ఉపాధ్యాయ సంఘాలు "టెట్ పరీక్ష" మినహాయింపు ఇవ్వాలని ముక్తకంఠంతో ఖండించాయి.మరికొన్ని ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశాయి.ఏది ఏమైనా టెట్ పరీక్ష రాయల్సిందేనని ఫీజులు కట్టేందుకు ఇన్ సర్వీస్ టీచర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.టెట్ పరీక్ష ఫీజు భారం నిరుద్యోగులకు మాత్రం యమగండంగా, వ్యయభారంగా తయారైందని వాపోతున్నారు.ఫీజు తగ్గిస్తే ఎక్కువ మొత్తంలో దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.తక్షణమే ప్రభుత్వం స్పందించి టెట్ పరీక్ష ఫీజు తగ్గింపు నిర్ణయం వెలిబరచాలని, ప్రభుత్వ నిర్ణయం కోసం నిరుద్యోగులు, ఇన్ సర్వీస్ టీచర్లు, డి.ఎడ్, బి. ఎడ్ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.



## హ్యాష్ ఫోర్ కేఫ్ మరియు మండి హెూటల్

## ప్రారంభోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

శేరిలింగంపల్లి హఫీజ్ పెట్ డివిజన్ మార్చ్ 24 జనసముద్రం న్యూస్



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హఫీజ్ పెట్ డివిజన్ మంజీరా పైప్ లైన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన హ్యాష్ ఫోర్ కేఫ్ మరియు మండి హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్ ఎల్ సి మహేష్ కుమార్ గౌడ్, ఎమ్ బీ సీ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి జ్యోతి ప్రజ్వలన కావించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యం వారు జెరిపేటి జైపాల్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. హెూటల్ యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## లోకల్ ఇసుక రవాణాకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 మార్చిట్రాక్టర్ల యజమానులు "హర్షం"తెలంగాణ రాష్ట్రంలోని ఆయా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇసుక కొరత రావద్దనే ఉద్దేశంతో స్థానిక అవసరాలకు, సొంత ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా వాడుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ఆయా జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది.ఇసుక తవ్వకాల నియమావళి 2015 ను అనుసరించాలి.ఇసుక లభ్యత లేదన్న కారణంతో ఇండ్ల నిర్మాణం ఆగిపోరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇందుకోసం స్థానికంగా ఉండే వాగుల్లోంచి ఇసుకను ఉచితంగానే తీసుకెళ్లేందుకు అవకాశం కల్పిస్తూ మైనింగ్ డిపార్ట్మెంట్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో జమ్మికుంట మండలంలోని విలాసాగర్, తనుగుల, గండ్రపల్లి, కోరపల్లి,పోతిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఎక్కువ మొత్తంలో ఇసుక ట్రాక్టర్ల యజమానులు "హర్షం" వెలిబుచ్చారు.ప్రభుత్వం ఇచ్చిన "ఇసుక ఉచితం" వెసులుబాటును సద్వినియోగం చేసుకునే దిశగా ట్రాక్టర్ల యజమానులు వ్యవహరించాలి.మొన్నటి వరకు అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఇరుక్కున్న విలాసాగర్, తనుగుల గ్రామాలలోని ట్రాక్టర్ల యజమానులకు ప్రభుత్వం ఇచ్చిన ఈ ఉత్తర్వులతో కొంత ఉపశమనం లభించనుంది.జమ్మికుంట పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ తగువిధంగా సహకరించాలని ట్రాక్టర్ల యజమానులు, వినియోగదారులు కోరుతున్నారు.




## తుర్కపల్లిలో అర్ధరాత్రి వైన్స్ లో చోరీ

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది.మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ లో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వైన్స్ షట్టర్ తాళం పగలగొట్టి పైకి లేపి వైన్స్ లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు మూడు లక్షల రూపాయల నగదు అపహరణకు గురైందని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## క్రీడాల ద్వారా సమిష్టితత్వం పెరుగుతుంది

## రాబోయే ఎన్నికలలో సమర్ధవంతం గా పని చేయాలి

## ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 24 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వం లో మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ టీం వి ఎస్ తొర్రుర్ సబ్ డివిజన్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడటం జరిగింది.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతు....మానసిక శారీరకంగా ఉల్లాసంగా క్రీడాలి ఎంతగానో ఉపయోగపడతాయాన్ని అన్నారు.పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్ళను కూడుకున్నదని తమ కర్తవ్యం నిర్వహణ లో భాగంగా రేయింబవళ్ళు పని చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి క్రీడలు మన నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటే మానసికంగా దృడంగా మారి రెట్టింపు ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని అన్నారు.తొర్రుర్ మరియు మహబూబాబాద్ సబ్ డివిజన్స్ మధ్య జరిగిన పోటీ లో మహబూబాబాద్ సబ్ డివిజన్ 12 ఓవర్లకు 90 పరుగులు తీయగా, తొర్రుర్ జట్టు 91 పరుగులు తీసి విజయం సాధించింది.



## ఇండియా ఎక్సెలెన్సీ అవార్డు గ్రహీత

## డాక్టర్ అశోక్ పరికిపండ్లకు ఆత్మీయ సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 24 కరోనా కష్టకాలంలో ప్రముఖ హెూమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అసాధారణ ధైర్యంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలు, 178 రోజులపాటు తన బైక్ పై ప్రజా చైతన్య యాత్ర చేస్తూ సుమారు 18,600కిలోమీటర్లు ప్రయాణం చేసి 2860 చోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తన స్వహస్తాలతో కరోనా వ్యాధిపై పనిచేసే రెసిస్టెన్స్ పవర్ ని పెంచే బూస్టార్ డోసు గా పనిచేస్తున్న అర్సనికల్బం అనే మందును ఉచితంగా సుమారు 8 లక్షల మందికి పంపిణీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని బ్లి0డ్ విన్ సంస్థ వారు బెంగళూరు ఎయిర్ పోర్ట్ ఎదురుగా గల తాజ్ హెూటల్లో ఇండియా ఎక్సెలెన్సీ జాతీయ అవార్డు ను అందజేసిన సందర్భాన్ని పురస్కరించుకొని హనుమకొండ రెడ్డి కాలనీలోని పద్మశాలి పరపతి సంఘం ఫంక్షన్ హాల్లో పద్మ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర నాయకులు మలిపెద్ది కృష్ణశాస్త్రి అధ్యక్షతన డాక్టర్ అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు డాక్టర్ అశోక్ హెూమియోపతి వైద్యునిగా, సైకాలజిస్ట్ గా, సామాజికవేత్తగా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్గా, శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర నాయకులుగా, గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్గా, ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్గా వివిధ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు, విశ్రాంత మండల ప్రజా పరిషత్ అధికారి గుల్లేపల్లి విద్యాసాగర్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ గవర్నర్ మంత్రి లింగమూర్తి, మాజీ కార్పొరేటరు కుసుమ లక్ష్మీనారాయణ,పద్మశాలి పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి గజ్జల అమరేందర్, బ్రహ్మకుమారి వేల్పుల నరేష్, సంగిశెట్టి సందీప్, సూర్యనారాయణ, దివ్యశ్రీ,రమేష్ లతో పాటు కుల బాంధవులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మార్చ్ 24 :- ఆదివారం నాడు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో షిఫా ఛాతి అండ్ మెటర్నటి హాస్పిటల్ మధిర వారి ఆధ్వర్యంలో రావినూతల గ్రామము గ్రామపంచాయతీ ఆఫీస్ నందు ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపు నందు డాక్టర్ మహ్మద్ అమ్జద్ షరీఫ్. జనరల్ మరియు అన్ని రకముల వ్యాధులు మరియు శ్వాసకోశ వ్యాధులను పరీక్షించి తగిన మందులను అందించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపుకు రావినూతల ప్రజలు పరిసర గ్రామ ప్రజలు పాల్గొ నీ. సద్వినియోగం చేసుకున్నారు.



## పద్మశాలి జిల్లా కమిటీ సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 24మహబూబాబాద్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న ఇంటి ఆవరణలో జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు జిల్లా కమిటీ ముఖ్యులు హాజరు కావడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ హాజరు కావడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో పద్మశాలీలకు ప్రత్యేకమైనటువంటి కార్పొరేషన్ ప్రకటించడం వలన మహబూబాబాద్ పద్మశాలి సంఘం పదివేల మందితో మహబూబాబాద్ లో అభినందన సభ తో పాటు భారీ ర్యాలీ పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది




## తెలుగుదేశం లో నుండి వైస్సార్సీపీలో చేరిక

చిట్వేలి జనసముద్రం మార్చి 24 అన్నమయ్య జిల్లా చిట్వేలి వైఎస్సార్సీపీ కార్యాలయం నందు మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి గారి సహకారంతో పోలోపల్లి గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు సమక్షంలో టిడిపి నుండి వైఎస్సార్సీపీలో చేరిక ఈ కార్యక్రమంలో కోడూరు మండల వైస్ ఎంపీపీ ధ్వజరెడ్డి,స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లిశెట్టి వెంకటరమణ,సర్పంచ్ మహేష్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, దేవరాజు,విక్రమ్,రమణారెడ్డి,మరియు పార్టీలో చేరినవారు కొండూరు గోవర్ధన్ రాజుచెంగరాజు మాధవరాజుకొండూరు యానాది రాజు, చంగరాజు మధుసూదన్ రాజు, పందెటి క్రిష్టం రాజు, కొండూరు మనోజ్ రాజు, అరిటి పాముల సాయి, కొండూరు నరేష్ కొండూరు సుబ్బరాజు, నందిమండలం ప్రవీణ్ కుమార్, కొండూరు ఈశ్వర్ రాజు, నందిమండలం నారాయణ రాజు, చంగరాజు బాలచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు



## ప్రసాద తయారీ కేంద్రాలను పరిశీలించిన ఆలయ ఈవో భాస్కరరావు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాద తయారీ కేంద్రాలను ఆలయ ఈవో ఏ భాస్కరరావు పరిశీలించారు. అలాగే భక్తుల రద్దీ కారణంగా భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు.ప్రసాదాల తయారీకి నాణ్యమైన పదార్థాలను వినియోగించాలన్నారు.కాసేపు తయారీ కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడారు.భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి.



## యాదగిరిగుట్టలో కొనసాగిన భక్తుల రద్దీ

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు.స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.దీంతో ఆలయంలోని పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.కొండ కింద కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించి,కొండపైకి చేరుకుని ఇష్ట దైవాలను దర్శించుకున్నారు.స్వామి వారి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పడుతుంది.ప్రత్యేక దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది.



## జూలకంటి గెలుపు లో భాగస్వామ్యం అవుతాం... బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్

జనసముద్రంన్యూస్, మార్చి 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని టిడిపి కార్యాలయలో టిడిపి, జనసేన, బిజెపి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశం ఏమనగా ముఖ్యంగా రేపటి నుండి పట్టణంలోని అన్ని వార్డులలో ప్రచారం ప్రారంభించాలని నిర్ణయించారు. ఎన్డీయే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపే లక్ష్యంగా వార్డుల పర్యటనతో విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ నుండి పట్టణ కమిటీ శక్తి వంచన లేకుండా పనిచేసి ఉమ్మడి అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపు లో భాగస్వామ్యం అవుతుందని భారతీయ జనతా పార్టీమాచర్ల పట్టణ అధ్యక్షుడుఓర్సు క్రాంతి కుమార్ మరియు పట్టణ కమిటీ తెలిపింది.

## టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా మూడే సతీష్ కుమార్ నాయక్



జన సముద్రం న్యూస్ ఎటపాక మార్చి 24:కేంద్ర టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా ఎటపాక మండలం బోజ్జిగుప్ప గ్రామానికి చెందిన బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ ను నియమించినట్లు టెలి కమ్యూనికేషన్ కేంద్ర డైరెక్టర్ దినేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు ఆయన బిజెపిలో అంకితభావంతో పనిచేస్తుండడంతో ఆయనకు భారత టెలి కమ్యూనికేషన్ సలహా మండలి సభ్యులుగా నియమించడం పట్ల పార్టీ అధిష్టాన నాయకులకు రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞత తెలిపారు సతీష్ నాయక్ కు స్థానిక బిజెపి నాయకులు జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు



## కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు... కొమెర దుర్గారావు ఆరోపణ

జనసముద్రంన్యూస్, మార్చి 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల (రిపోర్టర్ బి.హనుమంతరావు).జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. మాచర్ల నియోజకవర్గంలో 4 సార్లు గెలిచాము అని చెప్పుకోవడానికి తప్ప అభివృద్ధి కరువు. ఒక తురక కిషోర్ అనే వైసిపి గూండాన్ని అడ్డం పెట్టుకొని వడ్డెర కులాన్ని నాశనం చేస్తున్నారు .ఇర్ల సురేష్ కారు ధ్వంసం కేసును తప్పుతోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దుర్గారావు కోరారు . ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, రాజారత్నం,ఇర్ల సురేష్ పాల్గొన్నారు.

# జీవితాంతం ప్రజా సేవకె అంకితం పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి

**కాంగ్రెస్ కార్యకర్తలే మా బలం మీ వెంటా ఉంటా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా మీతో నడుస్తా.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తీసుకుంటా**





శేరిలింగంపల్లి మార్చ్ 24 జనసముద్రం న్యూస్శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,కార్పొరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి.శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ లో చేరిన 300 మంది బీఆర్ఎస్,బీజేపీ కార్యకర్తలు,కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు హనీఫ్,హమీద్ మరియు కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీ గుజ్జుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీష్, ఎండి యాకూబ్,నాగేష్,ఎం.శ్రీనివాస్,కే.ప్రశాంత్,సిహెచ్ రణధీర్, గౌతమ్, అరుణ్ కుమార్,వంశీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మహిళలు శ్రావణి,పార్వతి మరియు కవిత.బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ అప్పులపాలు చేస్తుందని,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటానని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నేను బాధ్యత తీసుకుంటాం అని మరియు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం అని,అభివృదే ప్రధాన ఎజెండగా ముందుకు సాగుతం అని అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.ఇక్కడ బీఆర్ఎస్,బీజేపీలు పోటీకి ముందే చతికిల పడిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు.మీరు అవకాశం కల్పిస్తే పార్లమెంట్ లో మీ గొంతుకై ఉంటా జీవితాంతం ప్రజా సేవకె అంకితం చేస్తా,పార్లమెంట్ కి వెళ్లే అవకాశం ఇవ్వండి అని అన్నారు.రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన శేరిలింగంపల్లి లో మెజార్టీ సాధించి ఎంపీని కానుకగా అందిద్దాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలోని బీఆర్ఎస్,బిజెపి పార్టీ నుంచి సుమారు 300 మందికి పైగా కార్యకర్తలు మరియు నాయకులు ఈరోజు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీలో నుండి టిడిపిలో చేరికలు-టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.24.వలివర్తిపాడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు రాము సమక్షంలో టిడిపిలో చేరిక.వెనిగండ్ల రాము పాయింట్స్ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పార్టీలకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలుపుతున్నారు.గుడివాడలో ఎమ్మెల్యే తీరుపై విరక్తి చెందిన ప్రజలు, తమకు మద్దతు తెలుపుతూ టిడిపిలో చేరడం హర్షనీయం.కుట్రపూరిత రాజకీయాలతో సమాజాన్ని నిట్టనిలువునా చీల్చేశారు.ప్రతిపక్ష నేతలను బూతులు తిడుతూ పబ్బం గడుపుకున్న నేతలు ప్రజలకు ఏం చేశారో ఇప్పుడు సమాధానం చెప్పాలి.రాజకీయాలకు అతీతంగా గుడివాడ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా.ఐదేళ్ల విధ్వంసకర పాలనలో గుడివాడ 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది.జగన్‌లా రాష్ట్రాన్ని దోచుకోవాలన్న ఆశ, చంద్రబాబుకు లేదు.ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు.పవన్‌కల్యాణ్‌ను రెచ్చగొట్టి పొత్తును విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయత్నించారన్నారు.సాధ్యం కాకపోయే సరికి ముసుగు తీసేసి వైకాపాలో చేరుతున్నారు, అటువంటి వారికి ప్రజల్లో విశ్వసనీయత ఉండదు.రాము సమక్షంలో విజయ శేఖర్,గుడివాడ కుమార్,జువ్వనపుడి అనిల్ ,లింగవరపు యోసేపు తదితర కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు, అర్బన్



బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మాజీ వైస్ చైర్మన్ గుండిమేడ రాఘవేంద్రరావు, గ్రామ టిడిపి నాయకులు దొండపాటి మహేష్,రేమల్లి రజిని,డొక్కుమాల అనంత్,తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీ చిర్రి బాలరాజు నేడు తాటియకులగూడెం శ్రీ కోదండ రామలయాన్ని జరిగింది

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకుల గూడెం గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామాలయాన్ని చిర్రి బాలరాజు దర్శించుకోవడం జరిగింది జీలుగుమిల్లి మండల పరిధిలో ఉన్న శ్రీ జగదాంబ తల్లి అమ్మవారిని, శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయాలని నేడు దర్శించుకోవడం జరిగింది . తదుపరి జనసైనికుడు మురారి రాజేష్ వివాహానికి హాజరు అవ్వడం జరిగింది... ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఉపాధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి చిర్రి శ్రీను ,మండల నాయకులు జనసైనికులు వీరామహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి హఫీజ్ పేట్ డివిజన్ మార్చ్ 24 జనసముద్రం న్యూస్

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో వాసవి కన్యకాపరమేశ్వరి లలితా నగరేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న మ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ గౌడ్,వాలా హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, బాబు మోహన్ మల్లేష్, కంది జ్ఞానేశ్వర్ , గోపి మరియు పోలా కోటేశ్వరరావు ఫౌండర్ చైర్మన్ వీరబొమ్మ శ్రీనివాస్ ప్రెసిడెంట్ బాదం సాయిబాబు వైస్ ప్రెసిడెంట్ బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి ,వైస్ ప్రెసిడెంట్ మారం వెంకట్,జనరల్ సెక్రెటరీ శంకర్రావు,ట్రెజరర్ వీరబొమ్మ ,శ్రీకాంత్ ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ ఉషారాణి,వాణి ,రాణి జై కుమార్ మరియు ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటరీ పై వేటు వేసిన మండల అధికారులు

జనసముద్రంన్యూస్, మార్చి 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి. మండలంలోని కారంపూడి-2 లో పని చేస్తున్నటువంటి షేక్.మజూజి అనే పేరు గల వాలంటీర్ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ, రాజకీయ పార్టీలకు సంబంధించినటువంటి ఫోటోలు మరియు వీడియోలు స్టేటస్ లో పెట్టడం వల్ల ఆమె ని విధుల నుంచి తొలగిస్తున్నట్లు మండల అధికారులు ఆదివారం తెలియజేశారు.



## కెప్టెన్ బంజర యూత్ ఆధ్వర్యంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఏన్కూర్

కామేపల్లి మండలం జనసముద్రం మార్చి 24కామేపల్లి మండల లోని కెప్టెన్ బంజర యూత్ ఆధ్వర్యంలో5 మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసినది మొదటి విజేతగా ఏన్కూర్ టీముకు బహుమతిగా 20000 వేల రూపాయలు కాంగ్రెస్ నాయకులు ఆర్కే రవి ప్రోత్సాహంతో అందజేశారు. రెండో బహుమతిగా కెప్టెన్ బంజర టీంకు 10000 వేల రూపాయలు కాంగ్రెస్ నాయకులు దేవుండ్ల రామకృష్ణ అందజేశారు. మూడవ బహుమతి బంజర టీంకు 6000 వేల రూపాయలు కురసం సత్యనారాయణ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్కే రవి దేవండ్ల రామకృష్ణ సత్యనారాయణ టీం నిర్వాహకులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో కంభంపాటి అనిల్ కుమార్ , తుమ్మేపల్లి పెద అంకారావు లకి చిరు సత్కారం



జనసముద్రంన్యూస్, మార్చి 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి.మండలంలోని అడిగొప్పల అమ్మవారి దేవస్థానంలో తిరునాళ్ళ మహోత్సవం 24.3.2024 అనగా ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ అనంతరం వాసవి సత్రం లో కమిటీ వారిచే కంభంపాటి అనిల్ కుమార్ కి మరియు తుమ్మేపల్లి పెద అంకారావు కి చిరు సత్కారం జరిగింది. ఈ సత్కార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు చీదెళ్ళ ఆంజనేయులు, పోలా సత్యం, భవనారి శ్రీనివాస్, పంతంగి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## గురజాల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశం

జనసముద్రంన్యూస్, మార్చి 24, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ళ.స్థానిక శుభమస్తు కళ్యాణ మంటపం లో గురజాల నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం లో స్థానిక యమ్.యల్.ఏ కాసు మహేష్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాబోయే ఎన్నికల్లో వై.సి.పి ప్రభుత్వం తరుపున యం.పి గా పోటీ చేస్తున్న అనిల్ కుమార్ యాదవ్ ను, మరలా యం.యల్.ఏ గా పోటీ చేస్తున్న నన్ను గెలిపించమని కోరారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఈ ఐదేళ్ళ పాలనలో బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేశారు. నవరత్నాలు పేరుతో ప్రతి కుటుంబానికి అమ్మ ఒడి, విద్యా దీవెన తో పాటు వృధ్యాప పించన్లు , ఒంటరి మహిళలు పించన్లు ప్రతి నెలా మొదటి తేదీ నే వాలంటీర్లు ఇంటికి వచ్చి ఇవ్వడం ఇలా ఎన్నో ప్రజా ఉపయోగ కార్యక్రమాలతో మీ మన్ననలు పొందారు. గురజాల నియోజకవర్గంలో రోడ్లు, మంచినీరు,విద్య, వైద్య ,ఆరోగ్య సౌకర్యాలు ఎన్నో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న సంగతి మీకు తెలిసిందే. కావున రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గా అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు, మీరు అందరు ఓటు హక్కును ఉపయోగించుకోవాలి. వైసిపి పార్టీ ప్రజలకు ఏవిధంగా సేవలు చేసిందో , గమనించి మరోసారి జగన్ మోహన్ రెడ్డి ని, ముఖ్యమంత్రి ని చేసేందుకు కంకణం కట్టుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశం లో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ పవిత్ర మురళీమోహన్, స్థానిక గురజాల, పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం విశ్వబ్రాహ్మణ నాయకులు, షుమారు ఐదు వందల మంది పాల్గొన్నారు.



## నిజాలు రాసిన రిపోర్టర్ పై దాడి
## దాడిని తీవ్రంగా ఖండించిన పెద్దపల్లి డీజేఎఫ్



జనసముద్రం : మార్చి 24 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో తేదీ : 22-3-2024 శుక్రవారం రోజు జన సముద్రం దినపత్రిక జిల్లా ఇంచార్జ్ పెద్దపల్లిలో పనిచేస్తున్న బొబ్బిలి సత్యనారాయణ పై రాఘవపూర్ గ్రామంలో తాను జన సముద్రం దినపత్రికలో గతంలో రాసిన వార్తా కథనాలు , ఫిర్యాదులపై ఆర్టిఐ దరఖాస్తులు చేసినందుకు వారిపై శ్రీ సాయి బ్రిక్స్ ఇండస్ట్రీస్ యజమాని అరుకుటి రామస్వామి , ఆటో డ్రైవర్ కోనేటి సదయ్య , కోనేటి శ్రీనివాస్ , కోనేటి సాయి పగను పెంచుకొని కుట్రపూరితంగా దౌర్జన్యంగా రాత్రి 9:20 నిమిషాలకు బొబ్బిలి సత్యనారాయణ 2-12 ఇంట్లోకి దౌర్జన్యంగా చొరబడి భౌతిక దాడి చేశారు. ఈ దాడిలో బొబ్బిలి సత్యనారాయణ ను వారి తండ్రి బొబ్బిలి రాయమల్లు ను పిడిగుద్దులతో గుద్ది వారి ఇంట్లో ముఖ్యమైన పత్రాలను బయట రోడ్డు మీద పడేశారు. ఈ సంఘటనపై తేదీ : 23 మార్చి 2024 శనివారం రోజు తనపై జరిగిన భౌతిక దాడి పై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బొబ్బిలి సత్యనారాయణ రిపోర్టర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ డి జి ఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్ , ఉపాధ్యక్షులు కుమార్ పెద్ద పల్లిజిల్లా డి జి ఎఫ్ సభ్యులు బొబ్బిలి సత్యనారాయణకు మద్దతుగా నిలిచారు. భౌతిక దాడి చేసిన ఆ నలుగురు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బసంత్ నగర్ పోలీస్ వారిని పెద్దపల్లి సిఐ ని కోరారు.

## వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ
## యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి



వెల్దండ,మార్చ్,25(జనసముద్రం న్యూస్)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె నిరుద్యోగుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పి ఇప్పుడు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనిధంగా టెట్ పేపర్ 1కి ఫీజు రూ.1000 , పేపర్ 2 కి రు.1000 అధిక ఫీజు వసూలు చేయడం ఇదే మొదటి సారి అని వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నుండి నోటిఫికేషన్ విడుదల కావడం జరిగింది.కావున టెట్ ప్రారంభంలో రూ. 200 ఫీజు మాత్రమే వసూలు చేసేవారు,ఆ తర్వాత గత మా ప్రభుత్వం రెండు పేపర్ లకి కలిపి రూ. 400 ఫీజు వసూలు చేసింది. కానీ ఇప్పుడు ఏకంగా అధిక మొత్తంలో ఫీజు పెంచి నిరుద్యోగుల పొట్ట మీద కొట్టడం సరికాదు కావున టెట్ ఫీజును వెంటనే తగ్గించి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను

### రైల్వే కోడూర్ సిద్దేశ్వర థియేటర్ వద్దా యాక్సిడెంట్.. 22 ఏళ్ల యువకుడు
### అభిరామ్ అక్కడికక్కడే మృతి మరొకరిని తిరుపతి రొయ్యకు తరలింపు
### విషయం తెలిసిన వెంటనే హటావుటీనా.. యాక్సిడెంట్ స్థలానికి
### చేరుకున్న “పోలీసులు”



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చి 24 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో సిద్దేశ్వర థియేటర్, హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద సాయంత్రం నాలుగు గంటల సమయంలో కడప డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు... డైలీ కూలి బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాపూర్ కి చెందిన అభిరామ్ వయసు 22 సం,, ఇతనికి యాక్సిడెంట్ జరగడం అయినది అభిరామ్ కోడూరు నుండి తిరుపతి సైడ్ పోతూ ఉండగా ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు వెనకవైపు టైర్లు కింద పడి పడిపోవడంతో బైకులు అతన్ని 10 మీటర్ల దూరం ఆర్టీసీ బస్సు లాక్కు రావడం జరిగినది ,ఈ బైక్ లో ఎనక ఉన్న వ్యక్తి తగిలిన వెంటనే సైడ్ కు పడిపోవడం వల్ల ప్రాణపాయం తప్పినది అభిరామ్ అక్కడికక్కడే మరణించినట్లు పోలీస్ వారు తెలియజేయడమైనది వెనక ఉన్న వ్యక్తి నీ తిరుపతి రొయ్య హాస్పిటల్ కు పంపించినట్లు తెలిపారు అతని యొక్క మిగిలిన వివరాలు తెలియాల్సి ఉందని పోలీస్ వారు తెలియజేశారు

# న్యాయం చేయవలసిన ప్రభుత్వమే..అన్యాయానికి పాల్పడితే

**తను జిల్లానే సక్కదిద్దుకోలేని నాయకుడు.. రాష్ట్రాన్ని.. దేశాన్ని.. సక్కదిధదుతాడంట**

**అని ఎద్దేవా చేస్తున్న జిల్లా వ్యవసాయ సంఘ కార్మిక అధ్యక్షుడు**

**రాజకీయ నాయకుడు వల్ల.. లంచాలకు పాల్పడిన ఎమ్మార్వోలు.. రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు.. వాళ్లకు కుమ్ము కాస్తున్న రాజకీయ బడా నాయకులు**

**ఎక్కడనుండో మన రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పుట్టుక రాలేదు .పాలిస్తున్న పరిపాలకుల నుండే.. వాళ్ళ అనుచరులే మన రాష్ట్రాన్ని హింసకాండగా చేయడం**

**అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఇప్పుడున్న పాలకులు రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడం**

**ఈ పిచ్చి తుగ్లక్ రాసిన రాజ్యాంగంలో బలైపోతున్న రైతులు మన దేశానికి ఎన్ని ముఖ లాంటి రైతులను బలి తీసుకుంటున్న ప్రభుత్వం**

**దీనికి నిదర్శనమే మాధవరం గ్రామం రైతులు ఆత్మహత్య**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చి 24 జన సముద్రం న్యూస్కడప జిల్లా మాధవరం గ్రామం లో రైతుకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన“వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. జయరామయ్య..!”కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చెందిన రైతు కుటుంబాని ప్రభుత్వ రెవిన్యూ అధికారుల ధన దాహానికి ఆత్మహత్య చేసుకుని, వారి కుటుంబం వైఎస్ఆర్సిపి నాయకులు వల్ల రెవెన్యూ డిపార్ట్మెంట్ వల్ల నిద్రలేని రాత్రులు గడిపి శోభకు గురై రైలు పట్టాల పైన ఒకరు ఇంట్లో ఆత్మహత్య చేసుకోవడం... ఒక పచ్చని కుటుంబాన్ని బలి తీసుకున్న ఆ రెవెన్యూ అధికారులను అధికార పార్టీ నాయకులు ను ఏం చేయాలి..రైతు సుబ్బారావు మరి వారి కుటుంబ సభ్యుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న...! అవినీతికి పాల్పడినటువంటి అధికారులను వెంటనే శిక్షించాలి (%ఖుఖుఝబ%) వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం జయరామయ్య డిమాండ్ లక్షలు రూపాయలు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులు అధికారులు ప్రతి శాఖలో... అవినీతికి పాల్పడుతూ ముగ్గురు ప్రాణాలు పోవడానికి కారకులు...! ఆఖరికి దేశానికి అన్నం పెట్టే రైతన్నను కూడా వదలకుండా ఇలా శోభ పెట్టి మానసికంగా చంపి వేస్తున్నారు.. ఈ ప్రభుత్వానికి రెవెన్యూ డిపార్ట్మెంట్ కి సిగ్గుండాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.....తన పెద్దవాళ్లయిన భూమిని తన బిడ్డల కోసం ఉంచుకున్నానని ఎంత మొరాయించి చెప్పిన వినకుండా అతని చిత్రహింసలు పెట్టి ప్రలోభాలకు గురిచేసి అతనికి తెలియకుండానే అతను వన్ బి లో రాజకీయ నాయకులు పేర్లు ఎక్కించుకొని అతనిని శోభకు గురిచేసి అతను కుటుంబాన్ని చావుకు కారణం అయినా రాజకీయ దొంగ పట్టాదారుల్లోను మరియు లంచగొండితనానికి పాల్పడి లంచం తీసుకుని వన్ బిను మార్చిన ఎమ్మార్వో ను దానికి సహకరించిన రెవెన్యూ డిపార్ట్మెంట్ ని ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ వాళ్ళతో ఎంక్వయిరీ వేసి వాళ్ల మీద తగిన చర్యలు తీసుకొని చనిపోయిన వారి కుటుంబానికి తగు న్యాయం చేస్తారని చేతులెత్తి దండం పెడుతూ ఇంటెలిజెన్స్ వారిని కోరుతున్నాను ఈ విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్ గారు కఠిన చర్యలు తీసుకుని మరి ఎక్కడా ఈ విధంగా జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అందరికీ నేను మనవి చేసుకుంటున్నాను అంటూ కన్నీరు పెట్టుకుని బాధపడుతూ తన యొక్క బాధను ఆవేదనను వ్యక్తపరచడం జరిగినది..

## అన్నమా విషమ అన్నట్టుగా మారిన
## సాగర్ కాంప్లెక్స్ వెంకటేశ్వర హొటల్



జన సముద్రం న్యూస్ హైదరాబాద్ సాగర్ కాంప్లెక్స్ స్టాఫ్ రిపోర్ట్ పల్లె ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ బియన్ రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ ప్రజలకు ఆకలి తీర్చే భోజనాన్ని: అక్రమ ఆయిల్ తో అక్రమ బియ్యంతో ప్రజలకు నాణ్యతమైన భోజన సౌకర్యం లేకుండా తన బిజినెస్ గురించి నాణ్యతమైన భోజనం పెట్టకుండా కేవలం తన బిజినెస్ గురించి ఆటో డ్రైవర్లను అధిక మొత్తంలో తనుష్టారంగా ప్రజలు ఫుడ్ పాయిజన్ అన్నట్టుగా ప్రజలకు ఇబ్బందులు పడుతున్న ఈ విషయాన్ని అధికార దృష్టి తీసుకు వెళ్లిన పట్టించుకోని అధికారులు



## బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించే డిటాక్స్ వాటర్.. ఇలా వాడితే ఆరోగ్యంతో పాటు అందమైన, నాజూకైన శరీర ఆకృతి మీ సొంతం

డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంతో పాటు మురికి మొత్తం తొలగిపోతుంది. దీంతో చర్మం క్రమంగా మెరుగుపడుతుంది. మొటిమలు, మొటిమల సమస్య తగ్గుతుంది. ఛాయ స్పష్టంగా మారుతుంది. పుదీనా, నిమ్మకాయ, దోసకాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అంతేకాదు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని కూడా నివారించవచ్చు.

%ణవ్శీఇ ణతీఱఅన%: బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించే డిటాక్స్ వాటర్.. ఇలా వాడితే ఆరోగ్యంతో పాటు అందమైన, నాజూకైన శరీర ఆకృతి మీ సొంతం.చాలా మంది బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటారు. ఊబకాయాన్ని తగ్గించుకోవాలంటే ముందుగా మీ అలవాట్లను మార్చుకోవాలి. టీ, కాఫీలతో రోజును ప్రారంభించే వారు ఈ అలవాటును వెంటనే వదిలేయండి.. ఉదయాన్నే డిటాక్స్ వాటర్‌తో రోజును ప్రారంభించండి. రోజూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన మురికిని శుభ్రం చేయడమే కాకుండా బరువు కూడా వేగంగా తగ్గేలా చేస్తుంది. దోసకాయ, నిమ్మకాయ, పుదీనాతో వెయిట్ లాస్ డిటాక్స్ డ్రింక్‌ని మీరు ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. అవును, అందుబాటులో లభించే ఈ మూడు వస్తువులను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఆ నీటిని ఫిల్టర్ చేసి ఉదయాన్నే తాగండి. కావాలంటే, మీరు రోజంతా కూడా ఈ నీటిని తాగవచ్చు.రోజూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. ఇది మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా ఈ డ్రింక్ తాగటం అలవాటుగా చేసుకుంటే.. కొద్ది రోజుల్లోనే మీ చర్మంపై గ్లో కనిపించడం ప్రారంభమవుతుంది. మచ్చలేని మెరుస్తున్న చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. విశేషమేమిటంటే ఈ నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. మీరు కావాలంటే రోజంతా కూడా ఈ నీటిని తాగుతూ ఉండవచ్చు.డిటాక్స్ వార్ తాగడం వల్ల శరీరం ఎక్కువ సమయం పాటు హైడ్రేట్ గా ఉంటుంది. ఇందులో ఉండే దోసకాయలో 95శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది. ఇది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి కూడా పనిచేస్తుంది. నిమ్మకాయలో ఆమ్ల గుణాలు ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను సక్రమంగా నిర్వహిస్తాయి. నిమ్మకాయ, దోసకాయ, పుదీనా కలిపిన నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. దీన్ని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. జీవక్రియ రేటు పెరుగుతుంది. కొవ్వు, కేలరీలను బర్న్ చేయడానికి కూడా పనిచేస్తుంది. డిటాక్స్ వాటర్ తాగడం వల్ల త్వరగా ఆకలి వేయదు. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.మీరు డిటాక్స్ వాటర్‌తో రోజును ప్రారంభించినప్పుడు, అది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. కడుపు తేలికగా క్లియర్ అవుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. రోజూ డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన మురికిని శుభ్రపరుస్తుంది. శరీరాన్ని లోపలి నుండి నిర్విషీకరణ చేసే అటువంటి పోషకాలు ఇందులో ఉంటాయి. ఈ నీటిని తాగడం వల్ల మూత్రం ద్వారా చెడు పదార్థాలు తొలగిపోతాయి.డిటాక్స్ వాటర్ తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంతో పాటు మురికి మొత్తం తొలగిపోతుంది. దీంతో చర్మం క్రమంగా మెరుగుపడుతుంది. మొటిమలు, మొటిమల సమస్య తగ్గుతుంది. ఛాయ స్పష్టంగా మారుతుంది. పుదీనా, నిమ్మకాయ, దోసకాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అంతేకాదు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని కూడా నివారించవచ్చు. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ూవశ్రీబస్త్రబ.ఒశీవ% బాధ్యత వహించదు.) మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..



## ఎండకు తట్టుకోలేక చెరకురసం తాగుతున్నారా..? యమడేంజర్! అతిగా తాగితే అంతే సంగతి

చెరకు రసంలో మెగ్నీషియం, మాంగనీస్, జింక్, ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి వివిధ పోషకాలు ఉన్నాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి చాలా అవసరం. కానీ చెరకు రసం ఎక్కువగా తాగడం ప్రమాదకరం కూడా అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి చెరకు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు దానిని ఎక్కువగా తాగడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఎలా ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం.వేసవి వచ్చేసింది. అప్పుడే ఎండలు దంచికొడుతున్నాయి. ఈ సమయంలో వేసవి ఎండల నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే మన శారీరక ఆరోగ్యం క్షీణిస్తుంది. శరీరాన్ని చల్లబరిచేందుకు, వేసవి తాపం నుండి మన శరీరాన్ని రక్షించుకోవడానికి, బాగా హైడ్రేట్ గా ఉంచుకోవడానికి వివిధ రకాల జ్యూస్ లను తాగాలి. అందుకే చాలా మంది ఎండలో ఉపశమనం కోసం చెరుకు రసం ఎక్కువగా తాగుతుంటారు. చెరకు రసంలో మెగ్నీషియం, మాంగనీస్, జింక్, ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి వివిధ పోషకాలు ఉన్నాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి చాలా అవసరం. కానీ చెరకు రసం ఎక్కువగా తాగడం ప్రమాదకరం కూడా అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి చెరకు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను మరియు దానిని ఎక్కువగా తాగడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఎలా ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం.చెరకు రసంలో వివిధ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని అధ్యయనాల్లో ఇందులో కేలరీలు ఎక్కువగా ఉన్నాయని తేలింది. ఒక గ్లాసు చెరుకు రసంలో 250 కేలరీలు, 100 గ్రాముల చక్కెర ఉంటుంది. అందువలన, చెరకు రసం అధికంగా లేదా నిరంతరంగా తాగుతూ ఉంటే ఊబకాయం కలిగించే ప్రమాదం ఉంది.చెరకు రసంలో కేలరీలు, చక్కెర రెండూ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఇది ఊబకాయానికి దోహదం చేస్తుంది. అయితే దీనిని నిరూపించడానికి మరింత పరిశోధన అవసరం అంటున్నారు నిపుణులు. అయితే, చెరకు రసంలో పోలికోసనాల్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది బ్లడ్ థినర్ గా పనిచేస్తుంది. అంటే మన శరీరంలో రక్తం గడ్డకట్టకుండా అడ్డుకుంటుంది. కానీ కొన్నిసార్లు ఇది మనకు ప్రమాదకరం. ఎందుకంటే మనం గాయపడినప్పుడు, అది రక్తస్రావం పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి చెరుకు రసం ఎక్కువగా తాగకండి. ఉపయోగించే ఈ వస్తువులే క్యాన్సర్‌కు కారణం..!చెరకు రసంలో వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అలాగే, చెరకు రసం కామెర్లకు అద్భుతమైన ఔషధం. ఇది కాలేయాన్ని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. చెరకు రసంలో ఉండే వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లు కాలేయాన్ని ఇన్ఫెక్షన్ నుంచి కాపాడతాయి. ఇది బిలిరుబిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మనకు కామెర్లు వచ్చినప్పుడు, మన శరీరంలోని ప్రొటీన్ పెద్ద పరిమాణంలో విచ్ఛిన్నమవుతుంది.




## ఆ పథకంలో పెట్టుబడితో బోలెడంత పన్ను ఆదా.. ఉద్యోగులకు మాత్రమే కలిగే లాభాలివే

ఉద్యోగులు పదవీ విరమణ కోసం తగినంత డబ్బును ఆదా చేసుకోవాలి. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) నుంచి ప్రయోజనం పొందవచ్చు. ఈపీఎఫ్ అనేది పదవీ విరమణ సొమ్మును నిర్మించడంలో ప్రజలకు సహాయపడటానికి రూపొందించబడిన పొదుపు పథకం. ఇది 1952లో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ చట్టం కింద స్థాపించారు. ఈపీఎఫ్ పథకంలో ఉద్యోగులు ప్రతి నెలా వారి ప్రాథమిక ఆదాయంలో 12 శాతం విరాళంగా అందించాలి.మార్చి నెల వచ్చిందంటే ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా అంతా పన్ను చెల్లింపుల్లో ఆదా చేయడానికి ఉండే పథకాల గురించి అన్వేషిస్తూ ఉంటారు. ముఖ్యంగా మీరు జీతం పొందే ఉద్యోగి అయితే జీవనశైలిని కొనసాగిస్తూ మీ రోజువారీ ఖర్చులను మీరు నిర్వహిస్తూ ఉంటారు. ఉద్యోగులు పదవీ విరమణ కోసం తగినంత డబ్బును ఆదా చేసుకోవాలి. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) నుంచి ప్రయోజనం పొందవచ్చు. ఈపీఎఫ్ అనేది పదవీ విరమణ సొమ్మును నిర్మించడంలో ప్రజలకు సహాయపడటానికి రూపొందించబడిన పొదుపు పథకం

# ఘనంగా వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ చైర్మన్ పూర్ణ చందర్ గౌడ్

## ఉమ్మడి నల్లగొండ  జిల్లా మొదటి కార్యవర్గ సమావేశం



జన సముద్రం న్యూస్ నల్గొండ మార్చి 24 : నల్లగోండ పట్టణ పరిధిలోని ఎన్జీవో భవన్ కార్యాలయంలో వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్  ఛైర్మెన్ పూర్ణ చందర్ గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో సర్వం ప్లాస్టిక్మయం.. మనం తీసుకొనే ఆహారం కూడా ఇందుకు మినహాయింపు కాదు. కంటికి కనిపించిన సూక్ష్మ రూపంలో ప్లాస్టిక్ రేణువులు ఆహారంలో చేరుతున్న సంగతి తెలిసిందే అయినా ఆరోగ్యానికి హాని కలిగించే ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నాయని తేలడం ఆందోళన కలిగిస్తోంది.ఆహారంలో ప్లాస్టిక్ పరిమాణంపై 'కన్స్యూమర్ రైట్స్' అనే స్వచ్ఛంద సంస్థ ఒక అధ్యయనం నిర్వహించింది. సూపర్ మార్కెట్లలో లభ్యమయ్యే రెడీమేడ్ ఆహారంతోపాటు ఫాస్ట్ఫుడ్ను ప్రయోగశాలలో క్షుణ్ణంగా పరీక్షించింది. ఆహార తయారీ సమయంలోనే అందులో ప్లాస్టిక్ కవర్లు కలుస్తునాయని అన్నారు. అదేవిధంగా నల్లగొండ జాయింట్ డిస్ట్రిక్ట్ చైర్మన్  సైదులు మాట్లాడుతూ. మనం ఉదయం లేచిన కానుండి పడుకునే వరకు పేస్ట్ కానుండి మనం తినే  ప్రతి ఒక్కటి కల్తీ ఆహార పదార్థాలు అని అన్నారు.ఇలాంటి రసాయనాలు కలిసిన ఆహారం తీసుకుంటే పుట్టుక లోపాలు, క్యాన్సర్, మధుమేహం, వంధ్యత్వం, స్థూలకాయం, నరాల సంబంధిత వ్యాధులతో పాటు పలు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. చీరియోస్, గెర్బర్ బేబీ ఫుడ్, యోప్లాయిట్ యోగర్ట్తోపాటు వెండీస్, బర్గర్ కింగ్, మెక్ డొనాల్డ్స్ వంటి ప్రఖ్యాత కంపెనీల బర్గర్లు, చికెన్ నగ్గెట్స్, ఫ్రైలలో పాలేట్స్, బైస్ఫినాల్స్ ఉన్నట్లు గుర్తించారనీ అన్నారు.మన తాతలు రాగులు సజ్జలు జొన్నలు ఎలాంటి కల్తి లేని ఆహారం తీసుకొని 100 సంవత్సరాలు తిరుగులేకుండా బ్రతికారు. కానీ ఈ జనరేషన్లో ప్రతి ఒక్కటి కల్తీ కావడంతో మనం వేసుకునే పేస్టు కానుండి తాగే వాటర్ వరకు కూడా కల్తీ రావడంతో ఐదు సంవత్సరాలకు గుండెపోటు రావడం చిన్న చిన్న పిల్లలకు బ్రాండెడ్ కావడం అనేకమైన రోగాలు రావడం కారణం మనం తినే కల్తీ ఆహారమని ఆయన అన్నారు. అదేవిధంగా మన వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ కల్తీల వ్యాపారాలపై పోరటం చేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తమ తమ  హెూదాలో ఉన్నవారు పాల్గొన్నారు

# ఆ కంపెనీల్లో పెట్టుబడితో మూడేళ్లల్లోనే నమ్మలేని లాభాలు.. టాప్ సెవెన్ కంపెనీలివే

చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. ప్రస్తుత రోజుల్లో డబ్బు సంపాదించడం అనేది ప్రతి ఒక్కరూ చేసే పనే అయినా పెద్ద స్థాయి అవసరాలకు సొమ్ము లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే భవిష్యత్ అవసరాలను అర్థం చేసుకుని ఇప్పటి నుంచే పెట్టుబడి మార్గం వైపు పయనించే వాడే అప్పులపాలు కాకుండా ఉంటారని నిపుణుల భావన ఈ నేపథ్యంలో చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.



బీఎస్ఈ స్మాల్క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది.  అయితే ఇంత క్షీణతలో కూడా కొన్ని కంపెనీల పెట్టుబడిదారులు మాత్రం ఎలాంటి నష్టం లేకుండా లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం మూడేళ్ల నుంచి పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఇస్తున్న లార్జ్క్యాప్ ఈక్విటీ కంపెనీల గురించి ఓ సారి తెలుసుకుందాం.నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్పీ బీఎస్ఈ 100 ఇండెక్స్లో ఉన్న నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 23.09 శాతం, రెగ్యులర్ 22.06 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 23,307.26 కోట్లుగా ఉంది.  ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్నిఫ్టీ 100 ఇండెక్స్లో ఒక భాగం అయిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 20.29 శాతం, రెగ్యులర్లో 19.57 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 52,186.35 కోట్లుగా ఉన్నాయి. ఎస్అండ్ పీ బీఎస్ఈ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 19.77 శాతం, రెగ్యులర్ ప్లాన్లో 18.74 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 108.19 కోట్లుగా ఉన్నాయి.  హెచ్డీఎఫ్సీ టాప్ 100 ఫండ్నిఫ్టీ 100 ఇండెక్స్ ఉన్న హెచ్డీఎఫ్సీ టాప్ 100 ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 20.08 శాతం, రెగ్యులర్ 19.37 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 31,859.12 కోట్లుగా ఉన్నాయి.  బరోడా బీఎన్పీ పారిబాస్ లార్డ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన బరోడా బీఎన్పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.31 శాతం రాబడిని ఆర్జించింది. రెగ్యులర్లో 16.90 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 1,823.14 కోట్లుగా ఉన్నాయి. ఇన్వెస్కో ఇండియా లార్డ్ క్యాప్ ఫండ్నిఫ్టీ 100 ఇండెక్స్లోని ఇన్వెస్కో ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.12 శాతం, రెగ్యులర్లో 16.44 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 955.75 కోట్లుగా ఉంది.  ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 17.63 శాతం, రెగ్యులర్లో 15.85 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ.786.62 కోట్లుగా ఉన్నాయి.  మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# బంగారం ధరలు మరింత పెరుగుతాయా? మార్కెట్ నిపుణులు ఏం చెబుతున్నారు

బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రోజుకీ రోజుకీ కొత్త ఎత్తులను అందుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా ఒకే తరహాలో పెరుగుతూ వెళ్తున్నాయి. అయితే ఇటీవల ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించాయి. దీని ప్రధాన కారణం యూఎస్(యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో) ద్రవ్యోల్బణం. ఇది మార్కెట్ ను నిరాశలోకి నెట్టింది. అంతేకాక స్టాక్ మార్కెట్ తో పాటు క్రిప్టో కరెన్సీ మార్కెట్ కూడా గత పక్షం రోజులుగా ఇదే ట్రెండ్ ను చవిచూశాయి.బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రోజుకీ రోజుకీ కొత్త ఎత్తులను అందుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా ఒకే తరహాలో పెరుగుతూ వెళ్తున్నాయి. అయితే ఇటీవల ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించాయి. దీని ప్రధాన కారణం యూఎస్(యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో) ద్రవ్యోల్బణం. ఇది మార్కెట్ ను నిరాశలోకి నెట్టింది. అంతేకాక స్టాక్ మార్కెట్ తో పాటు క్రిప్టో కరెన్సీ మార్కెట్ కూడా గత పక్షం రోజులుగా ఇదే ట్రెండ్ ను చవిచూశాయి. అదే సమయంలో బంగారం రేట్లు కూడా కాస్త తగ్గినట్లు కనిపించాయి. ఈక్రమంలో రానున్న కాలంలో పరిస్థితి ఎలా ఉండబోతోంది. బంగారం, వెండి ధరల్లో మార్పులు ఎలా ఉంటాయి? ఈ విషయాలపై హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ లో కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..బంగారు రేట్లు తగ్గడానికి కారణం..బంగారం ధరలు ఇటీవలి ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి వెనక్కి తగ్గాయి. దీనికి కారణం నిరాశపరిచిన యూఎస్ ద్రవ్యోల్బణం డేటా సమీప-కాల యూఎస్ ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను నమోదు చేయడమే. ఇంతలో యూరోజోన్, చైనీస్ ఆర్థిక వ్యవస్థలలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ అశాంతి కూడా బంగారం ధరలు తగ్గడానికి కారణమవుతున్నాయి. ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది విలువైన పసుపు మెటల్ ధరకు మద్దతునిస్తుంది. పెట్టుబడి దారులకు రిస్క్ ఉంటుందా..గత రెండు వారాల్లో బంగారం ధర 5 శాతానికి పైగా పెరిగింది. కాబట్టి బంగారం పెట్టుబడిదారులు ప్రస్తుత బంగారం, వెండి ధరల్లో 2 శాతం నుంచి 3 శాతం కరెక్షన్ కోసం వేచి ఉండాలి. ఫిబ్రవరి 2024కి సంబంధించిన నిరాశాజనకమైన యూఎస్ ద్రవ్యోల్బణం డేటా యూఎస్ ఫెడ్ని కీలక వడ్డీ రేట్లను పెంచడానికి



బలవంతం చేయవచ్చు. ఇది యూఎస్ ట్రెజరీ ఈల్డ్లు, యూఎస్ డాలర్ ఇండెక్స్లో ర్యాలీని పెంచింది. ఫలితంగా బంగారంపై ప్రతికూలతలు కలుగచేస్తుంది. మరోవైపు బంగారం ధరలు, స్టాక్ మార్కెట్, బిట్కాయిన్ ధరలు ఒకే దిశలో కదులుతున్నాయి. దీనికి కారణం ఏంటంటే లిక్విడిటీ, మొమెంటం ఈ మూడు ఆస్తులను కలిపి నడుపుతున్నాయి. బిట్కాయిన్ ఈటీఎఫ్లకు డిమాండ్ పెరగడం వంటి ప్రత్యేక అంశాలు కూడా బంగారం ధరలు, స్టాక్ మార్కెట్ ట్రెండ్లు, బిట్కాయిన్ ధరలు ఒకే దిశలో వెళ్లడానికి కారణం.యూఎస్ ఫెడ్ వడ్డీ రేటు సమీప కాలంలో బులియన్ ధరలను నిర్దేశిస్తుందని భావిస్తున్నారు. ఇది కాకుండా, భౌగోళిక రాజకీయ అశాంతి, రాజకీయ అనిశ్చితి మరింత పెరగడం, భవిష్యత్తులో మార్కెట్లో బంగారానికి డిమాండ్ను పెంచవచ్చు. ఈ క్రమంలో దీర్ఘకాలిక కోణంలో చూస్తే సెప్టెంబర్ 2024 చివరి నాటికి, కామెక్స్ స్పాట్ గోల్డ్ ధర 2,250 డాలర్ల నుంచి 2,300 డాలర్ల పెరగవచ్చు. మన దేశ కరెన్సీ ప్రకారం ఆ ధరలు రూ. 67,000 నుంచి రూ. 67,500 వరకూ పెరిగే అవకాశం. వెండి ధర నేడు ఔన్సుకు 20డాలర్ల నుంచి 27డాలర్ల వరకు విస్తృత స్థాయిలో ఉంది. ముగింపు 27డాలర్ల స్థాయి కంటే ఎక్కువ బ్రేక్అవుట్ ఇచ్చిన తర్వాత వెండి ధర బుల్లిష్గా మారవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# అతి తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్లు.. ఈ బ్యాంకుల్లో ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువే

ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక వెసులుబాటును కల్పించేవి పరనల్ లోన్లు(వ్యక్తిగత రుణాలు). బయటి వ్యక్తుల వద్ద అప్పులు చేయకుండా బ్యాంకులో ఎటువంటి తనఖా లేకుండా మంజూరయ్యే లోన్లు ఇవి. ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. రుణ గ్రహీతల వయస్సు, వారి క్రెడిట్ చరిత్ర, నెలవారీ ఆదాయం, ఇప్పటికే ఉన్న రుణాలు, మొత్తం ఆర్థిక పరిస్థితి, యజమాని వర్గం (ఎంఎన్సీ/ ప్రభుత్వం/ రక్షణ, మొదలైనవి)ను బట్టి మారుతుంటుంది. అదే సమంలో మీ క్రెడిట్ స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే, అంత తక్కువకు మీరు రుణాలు పొందుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం(మార్చి 13,




2024 నాటికి) ఈ పర్సనల్ లోన్లపై హెచ్డీఎఫ్సీ బ్యాంక్ అతి తక్కువ వడ్డీ రేటు 10.50% అందిస్తోంది. మిగిలిన బ్యాంకులలో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. హెచ్డీఎఫ్సీ బ్యాంక్.. ఈ బ్యాంక్ అత్యల్ప వడ్డీ రేటు అందిస్తోంది. ఏడాదికి 10.50శాతం నుంచి వడ్డీ రేటు ప్రారంభమవుతుంది. 5 సంవత్సరాల కాలవ్యవధిలో రూ. 5 లక్షల రుణ మొత్తానికి ఈఎంఐ రూ. 10,747 నుంచి ప్రారంభమవుతుంది.





## శ్రీ కృష్ణ దేవరాయలని కలిసిన కొమెర, వడ్డెర కుల పెద్దలు

జనసముద్రంన్యూస్, మార్చి 24, పల్నాడు జిల్లా, నర్సరావుపేట :  తెలుగుదేశం, జనసేన, బీజేపి ఉమ్మడి యంపీ అభ్యర్థి శ్రీ కృష్ణ దేవరాయలు ని కలిసి 31 వ తేదీన జరుగబోయే వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనం గురించి మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో  మాచర్ల టౌన్ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు వడ్డెర కుల పెద్దలు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం మరియు యువజన సంఘం ప్రమాణస్వీకారం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 24: హుజరాబాద్  ఆర్యవైశ్య సంఘం , యువజన సంఘం ప్రమాణ స్వీకారం సిటీ సెంట్రల్ హాల్లో ఘనంగా జరిగింది. హుజురాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా సుద్దాల హరిశంకర్,  ప్రధాన కార్యదర్శిగా నూక శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులుగా కొడితే నాగరాజు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం జిల్లా అధ్యక్షులు చందా రాజు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చే ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సతీశ్ ,శ్రీనివాస్ శ్రీనివాస్,  శ్రీకాంత్, పున్నం,  చక్రధర్, వేణుగోపాల్, రాజన్న,  ఉపేందర్, పలువురు వైశ్య ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది



## నిరుపేదల కుటుంబాల సేవకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

ఎల్కతుర్తి మార్చి 24 జన సముద్రం న్యూస్ :హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ గ్రామంలో ఇటీవల మరణించినటువంటి జూపాక సెట్రిక్ వారి కుటుంబ సభ్యులైన  జూపాక బిక్షపతి జూపాక సుమన్ ను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన తంగళ్ళపల్లి రమేష్ అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఒక సేవకుడిగా తన కర్తవ్యం నిర్వహిస్తానని అందుగ్గాను ఉడుత భక్తి సహాయం కింద ఎల్కతుర్తి మండలం లోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు చేయడానికి ముందంజలో ఉంటానని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషకరంగా ఉందని ఇలాంటి సేవా కార్యక్రమాలకు దైవసహంతో పాటుగా ప్రజల యొక్క ఆశీర్వాదం ఉంటే నియోజకవర్గ స్థాయిలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కూడా ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు  పెంద్యాల తిరుపతి తాళ్ల తిరుపతి ఉట్కూరి రవీందర్ పోగుల హైజాక్ చిలుముల వినోద్ కుమార్ అల్లకొండ మధు రాకేష్ రోషన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆపిల్లో లేఆఫ్స్..

గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్.. ఐ-ఫోన్లు అన్నా.. ఆపిల్ వాచ్లు అన్నా.. అందరూ ఎగిరి గంతేస్తారు. ఎంతో విలువైన ఆపిల్ కంపెనీలో ఉద్యోగం అంటే ఇక వేరే చెప్పాలా.. కానీ, ఆపిల్ తన ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగులను కుదిస్తోందని వార్తలొచ్చాయి. ఐ-ఫోన్ తయారీ సంస్థ ఆపిల్.. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాజెక్టును మూసేయాలని నిర్ణయానికి వచ్చింది. దీంతో ఆ ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులకు లే-ఆఫ్ ఇవ్వనున్నదని తెలుస్తున్నది.కొంత కాలం క్రితం 'సెల్ఫ్ డ్రైవింగ్ కారు' ప్రాజెక్టును మూసేసింది. ఇప్పుడు తమ స్మార్ట్ వాచ్ డిస్ ప్లే డిజైనింగ్ అండ్ డెవలపింగ్ ప్రాజెక్టును మూసేస్తున్నది. కొంత కాలం క్రితం మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్ల తయారీని నిలిపేసింది. మైక్రో ఎల్ఈడీ టెక్నాలజీతో కూడిన స్క్రీన్లు, విజువల్స్ ఎంతో మెరుగ్గా ఉండటంతో అందరూ 'ఆపిల్ వాచ్' కొనుక్కునే వారు. అయితే, డిస్ ప్లే తయారీ ఖర్చు ఎక్కువ కావడంతో ఆపిల్ తన డిస్ ప్లే ఇంజినీరింగ్ టీంలో మార్పులు చేస్తున్నదని సమాచారం. ఈ నేపథ్యంలో అమెరికా, ఆసియా ఖండాల్లోని ఆపిల్ యూనిట్లలో డజన్ల కొద్దీ పోస్టులను తొలగిస్తున్నది. దీంతో ఎంత మంది ఉద్యోగులను తొలగిస్తున్నారన్న సంగతి ఆపిల్ వెల్లడించలేదు. ఉద్యోగులు పని చేస్తున్న ప్రాజెక్టులను మూసేయడానికి ముందు వారు ఇతర ప్రాజెక్టుల్లో తమకు వీలైన ఉద్యోగం వెతుక్కునేందుకు అనుమతి ఇస్తుంది. కానీ అందరికీ ఆ అవకాశం రాదు. కనుక మిగతా వారిని ఇంటికి సాగనంపేందుకు ఆపిల్ చర్యలు తీసుకుంటున్నదని బ్లూంబర్గ్ ఓ వార్తా కథనం ప్రచురించింది.